క్లుప్తంగా

ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠాపన



ధన్వాడ: మండలంలోని కంసాన్‌పల్లి గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠాపన ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. రెండోరోజు గురువారం విగ్రహాలను జలంలో ఉంచి దంపతులతో హోమం నిర్వహించారు. లింగంపల్లి నాగరాజు పూజారి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో వేడుకలు కొనసాగుతున్నాయి. నేడు బొడ్రాయి ప్రతిష్ఠ నిర్వహించనున్నారు.

గడ్డివాము దగ్ధం

మక్తల్: కాట్రేవ్‌పల్లి గ్రామంలో బుధవారం గడ్డివాము దగ్ధమైన ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గోపాలంకు తన వ్యవసాయం పొలంలో పశువుల కోసం గడ్డిని నిల్వ చేశారు. కాగా బుధవారం ప్రమాదవశాత్తు పూర్తిగా దగ్ధం అయ్యింది. దీంతో రూ. 25వేల నష్టం జరిగిందని బాధితులు వాపోయారు. విషయంపై పోలీసులకు సమాచారం అందించారు. దీంతో వారు అక్కడకు చేరుకుని వివరాలు సేకరించారు.

'బహిరంగసభకు తరలిరండి'



మక్తల్: జోగులాంబ జిల్లాలోని అలంపూర్‌లో రాష్ట్ర బీఎస్పీ అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పాలెం వెంకటయ్య బుధవారం తెలిపారు. బహుజనుల రాజ్యాధికారం యాత్రలో భాగంగా సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, జిల్లా ఇన్‌చార్జ్ అర్జున్‌రాజ్, బండారి చంద్రశేఖర్, అమీర్, నర్సింహ, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల సాధనే ధ్యేయం



నారాయణపేట రూరల్ : ఉపాధ్యాయ సమస్యల సాధనే ధ్యేయంగా పనిచేస్తామని తపస్ జిల్లా అధ్యక్షులు శేర్‌కృష్ణారెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి ఏవీఎన్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి జిల్లా నుంచి గురువారం పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో జెండా ఊపి వాహన శ్రేణి ప్రారంభించారు. ఏవీఎన్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బాలరాజు, నర్సింహా, సీతారాములు, సురేష్, రవి, కుర్మయ్య, విశ్వనాథ్, శంకర్‌నాయక్, భాస్కర్ రెడ్డి, శ్యాంప్రసాద్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో....

పీఆర్‌టీయూ టీఎస్ అధికారిక ఎమ్మెల్సీ అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డి నామినేషన్‌కు మద్దతుగా ఉపాధ్యాయులు తరలి వెళ్లారు. అధ్యక్షులు నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారం పీఆర్‌టీయూ సంఘంతోనే సాధ్యమని, తమ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో లక్ష్మారెడ్డి, జనార్దన్ రెడ్డి, కృష్ణయ్య, నాగేందర్, శ్రీనివాస్, నరేష్ పాల్గొన్నారు.

సంస్కృతిని కాపాడుకోవాలి

మద్దూరు: సంస్కృతిని కాపాడుకోవాలని, అందుకోసం ప్రతిఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని బీజేపీ రాష్ట్ర నాయకులు నాగురావ్‌నామాజీ సూచించారు. బుధవారం రాత్రి రెనివట్ల గ్రామంలో సత్య హరిచంద్రుని వీధి నాటకాన్ని ప్రారంభించారు. అంతరించి పోతున్న వీధి నాటకాలను మనం బతికించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సర్పంచ్ భవానీ శంకర్, గ్రామపెద్దలు శ్రీనివాస్‌రెడ్డి, కాశప్ప, మదన్, వెంకటప్ప, బుగ్గప్ప, తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక చర్యలకు అడ్డాగా..!



మాగనూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. కొందరు వ్యక్తులు ఇక్కడ మద్యం సేవించడం వంటి చర్యలకు పాల్పడుతున్నారు. దీంతో లెక్చరర్స్, విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. మాగనూర్ పోలీస్‌స్టేషన్‌కు కూతవేటు దూరంలో ఉన్న కళాశాలలోనే ఇలాంటి పరిస్థితి ఉంటే ఇతర చోట్ల దుస్థితిని అర్థం చేసుకోవచ్చని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సమస్యలకు 'మోడల్'గా..



బోరునీరు తాగుతున్న విద్యార్థులు



నీళ్ల చారు పోస్తున్న నిర్వాహకులు

- నాసిరకంగా మధ్యాహ్న భోజనం
- నీళ్లచారు, బోరునీళ్లలతో ఇబ్బందులు పడుతున్న వైనం
- మోడల్ స్కూల్ విద్యార్థులను పట్టించుకోని అధికారులు

ధన్వాడ: మండలంలోని తెలంగాణ మోడల్ పాఠశాలలో సమస్యలు విలయ తాండవం చేస్తున్నాయి. దీంతో ఇక్కడి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. సరైన ఆహారం అందడం దేవుడెరుగు కనీసం తాగటానికి మంచినీరు కూడా కరువైన దుస్థితి ఎదుర్కొంటున్నారు. ఇక్కడి పాఠశాలలో వారం రోజులుగా శుద్ధిచేసిన తాగునీరు రాకపోవడంతో విద్యార్థులు బోరు నీళ్లే తాగుతున్నారు. ఈ నీరు కలుషితమైందని, ఉప్పుగా ఉంటుండడంతో తాగలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జ్వరాల బారిన పడుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యాడని వాపోతున్నారు. పాఠశాలలో నీటిశుద్ధి ప్లాంట్ ఉన్నా సరైన నిర్వాహణ లేక మూలన పడింది. మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఎన్నిసార్లు విన్నవించినా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఖర్చు ఎక్కువ అయ్యే అవకాశం ఉండడంతో అధికారుల నుంచి అనుమతులు రావడం లేదని ప్రిన్సిపల్ తెలిపారు.

రోజూ నీళ్ల చారే...!

అదేవిధంగా మధ్యాహ్న భోజనం విషయంలోనూ విద్యార్థులకు అవస్థలు తప్పడం లేదు. రోజూ నీళ్ల చారు పెడుతున్నారని వాపోతున్నారు. ఆహారం నాసిరకంగా ఉంటుండడంతో తినలేక పస్తులు ఉండాల్సిన దుస్థితి తలెత్తిందని ఆవేదన చెందుతున్నారు. మెనూ ప్రకారం ఆహారం అందించడం లేదని ఆరోపిస్తున్నారు. విషయంపై ఉపాధ్యాయులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వారానికి రెండు రోజులు మాత్రమే గుడ్లు పెడుతున్నారని అవికూడా వరుసలో చివరగా నిలిచిన వారికి అందడం లేదని అయిపోయాయని చెబుతున్నారని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. విషయంపై ప్రిన్సిపల్ ఉమాదేవిని వివరణ కోరగా మెనూ ప్రకారం భోజనం పెట్టిస్తున్నామని తెలిపారు.

'ప్రమాదం జరిగితే అధికారులదే బాధ్యత'



మాట్లాడుతున్న శ్రీనివాస్

ధన్వాడ: బాలికల పాఠశాల ఆవరణ, ఇళ్ల మధ్యలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లను తొలగించాలని బీఎస్పీ నారాయణపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొడిగెలి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ సమస్య పరిష్కరించమని ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదన్నారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు తొలగించాలని కలెక్టర్ ఆదేశించినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జ్ వెంకటేష్, మొగులయ్య, శ్రీకాంత్, ఆశోక్, బాల్ చందర్, చెన్నయ్య తదితరులు ఉన్నారు.

రాష్ట్రస్థాయి సెమినార్‌కు పరిశోధనా పత్రాలు



ఉపాధ్యాయుడు మల్లేశం

కోస్గి: జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించే రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్‌కు మండల పరిధిలోని ముశ్రీఫా జెడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు వార్ల మల్లేశం సమర్పించిన పరిశోధన పత్రాలు ఎంపికయ్యాయి. ఈ మేరకు రాష్ట్ర ఉపాధ్యాయ శిక్షణ మరియు పరిశోదన సంస్థ డైరెక్టర్ ద్వారా ఉత్తర్వులు వచ్చినట్లు మల్లేశం తెలిపారు. ఈ నెల 28న సంస్థ ఆడిటోరియంలో ప్రదర్శన ఇవ్వాల్సి ఉంటుందన్నారు. దీంతో పాఠశాల ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.

బీజేపీ కార్నర్ మీటింగ్



పేటలో మాట్లాడుతున్న సత్యాయాదవ్



మాట్లాడుతున్న భాస్కర్

ఊట్కూరు: బీజేపీ అభివృద్ధికి చేద్దామని జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్ కోరారు. మండలంలోని కొత్తపల్లి గ్రామంలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ప్రతిగ్రామంలో మీటింగ్ నిర్వహించి పార్టీ ప్రతిష్ఠకు కృషి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని తెలిపారు. కార్యక్రమంలో శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ బలరాం, ఆర్ నర్సింహా, మండల అధ్యక్షులు రమేశ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు భరత్, నాయకులు చంద్రశేఖర్ గౌడ్, వెంకటేశ్‌గౌడ్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేట రూరల్ : రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను క్షేత్రస్థాయిలో ఎండగడదామని బీజేపీ జిల్లా నాయకులు సత్యయాదవ్ అన్నారు. పార్టీ పటిష్ఠతకు నిర్వహిస్తున్న శక్తి కేంద్రాల కార్నర్ మీటింగ్ గురువారం పట్టణంలోని బీసీ కాలనీలో జరిగింది. ఈ సందర్భంగా కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి బూత్‌స్థాయి కార్యకర్త నుంచి నాయకుల వరకు స్థానికంగా నెలకొన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులపై ఒత్తిడి తీసుకుని రావాలన్నారు. ప్రతీ కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలని, తెలంగాణ రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కమల వికాసానికి కృషిచేయాలన్నారు. రఘువీర్‌యాదవ్, రఘురామయ్యగౌడ్, రమేష్, శేఖర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



మక్తల్: ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మక్తల్ ఎస్‌ఐ పర్వతాలు అన్నారు. గురువారం మక్తల్ పట్టణంలో కేశనగర్‌లో ప్రజలకు కళాజాత బృందం ఆధ్వర్యంలో సైబర్‌నేరాలు, మత్తు, అంటరానితనం, మూఢనమ్మకాలు, బాల్య వివాహాలు, ట్రాఫిక్ చట్టాలు తదితరాల వల్ల జరిగే నష్టాల గురించి మాటలు, పాటల రూపంలో తెలియజేశారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, నేరగాళ్ల చూపే ఆశలకు గురికావద్దన్నారు. అదేవిధంగా గ్రామాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని అన్నారు. కార్యక్రమంలో న్యాయవాది దత్తు, విజయ్‌కుమార్, నారాయణ, శివాజీ, శేకర్, సురేందరన్‌గౌడ్, లింగన్న, కల్యాణి పాల్గొన్నారు.

'స్వచ్ఛభారత్'పై అవగాహన సదస్సు



మాట్లాడుతున్న ఎంపీడీఓ శ్రీనివాసులు

మాగనూర్(కృష్ణ): మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం స్వచ్ఛ భారత్‌పై అవగాహన సదస్సు నిర్వాహించారు. ఎంపీడీఓ శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిలుగా ఎంపీపీ పూర్ణిమ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పరిశుభ్రతపై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు రామకృష్ణ, శివప్ప, సావిత్రి, రమేష్, రాధ, దేవేంద్రప్ప, జయలక్ష్మి, జిల్లా ఎస్ఎంబీ, డీఆర్‌పీఎస్ మాలిక్‌పాష, ఎంపీఓ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులు సోకుతున్నా పట్టించుకోరా?



మరికల్: డ్రెయినేజీల పూడికతీత పనులు చేపట్టకపోవడంతో నీరు ఎక్కడికక్కడే నిలుస్తోందని, దీంతో దోమల బెడద పెరిగి చిన్నారులకు వ్యాధులు సోకుతున్నాయని ఆయాకాలనీల ప్రజలు అంటున్నారు. ముఖ్యంగా తమ బాధలు పట్టించుకోవాలని హరిజన్‌వాడ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆరు నెలల నుంచి ఇళ్ల ముందు కాల్వలు పూడిక తీయకపోవడంతో అపరిశుభ్రత పెరిగిపోయిందని వాపోతున్నారు. సర్పంచ్‌కు పలుమార్లు తమ సమస్యను విన్నవించినా తమగోడు పట్టించుకోవడం లేదన్నారు. చేసేది లేక తామే పూడికతీత చేపట్టామని వాపోతున్నారు.

పాస్‌బుక్‌లు ఇవ్వాలని వినతి

దామరగిద్ద: ఏళ్లుగా సాగులో ఉన్న అసైన్డ్ భూమి సర్వే నెంబర్ 161 లో తమకు కొత్త పాస్‌పుస్తకాలు మంజూరు చేయాలని రైతుబంధు సమితి గ్రామ కోఆర్డినేటర్ భీంరెడ్డి, కడ్లప్పల సమక్షంలో రైతులు గురువారం తహసీల్దార్ ప్రమీలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత రికార్డుల ప్రకారం తాము ఖాస్తులో ఉండి పాత పట్టాదారు పాసుపుస్తకాలు కలిగి ఉన్నట్లు తెలిపారు. ధరణిలో తమ భూములను సర్వే చేయక పోవడంతో తమకు కొత్త పాస్ పుస్తకాలు రాలేదన్నారు. మంజూరు చేయాలని కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశామన్నారు. తమకు న్యాయం చేయాలని కోరారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

'దొరబావి'ని ఆధునికీకరిస్తాం

ఆత్మకూర్: మున్సిపాలిటీలోని రాజుల కాలం నాటి దొరబావిని ఆధునీకరించడానికి కావల్సిన నిధులను సమకూర్చుతామని చైర్‌పర్సన్ గాయత్రి, వైస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, కమిషనర్ రమేష్ అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులోని దొరబావిని తహసీల్దార్ సింధూజతో కలిసి పరిశీలించారు. ఈ బావి రాజుల కాలంలో ఎంతో సుందరంగా నిర్మించారని, అనంతరం మరుగున పడిందన్నారు. ప్రస్తుతం బావిని ఆధునీకరించి రాత్రివేళల్లో లైటింగ్ ఏర్పాటు చేసి, రంగులతో ముస్తాబు చేస్తామన్నారు. అలాగే రూ.3.50 కోట్ల పీఎఫ్ఐడీసీ నిధులతో మున్సిపాలిటీ పరిధిలోని 10వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రెయినేజీలను నిర్మిస్తున్నామన్నారు.

డ్వాక్రా భవనం మంజూరు చేయాలి



ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డితో మహిళా సంఘాల సభ్యులు

దామరగిద్ద: డ్వాక్రా భవనం మంజూరు చేయాలని కోరుతూ మండలంలోని కాన్‌కుర్తి గ్రామ మహిళా సంఘాల సభ్యులు గురువారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే భవనా నిర్మాణానికి తప్పకుండా నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. దీంతో మహిళ సంఘాల సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు భీంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గర్భగుడి నిర్మాణానికి రూ.50,116

ధన్వాడ: మండలంలోని గోటూర్ గ్రామానికి చెందిన పటేల్ వనజా లక్ష్మీకాంత్‌రెడ్డి దంపతులు రాజమూర్ అంజనేయస్వామి గర్భగుడి నిర్మాణానికి రూ.50,116 విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక వంశీయులు హర్షం వ్యక్తం చేశారు.

పాఠశాలకు టీవీ వితరణ



టీవీ అందజేస్తున్న వర్కటం జగన్నాథ్‌రెడ్డి

మాగనూర్: గ్రామ గ్రామానికి వీజేఆర్ ఫౌండేషన్ కార్యక్రమంలో భాగంగా వర్కటం జగన్నాథ్‌రెడ్డి అందిస్తున్న సేవలు అభినందనీయమని కొత్తపల్లి గ్రామసర్పంచ్ తిమ్మప్ప అన్నారు. గురువారం జగన్నాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రాథమికోన్నత పాఠశాలకు రూ. 40 వేలు విలువైన కలర్ టీవీ వితరణ చేశారు. జగన్నాథ్‌రెడ్డి వీజేఆర్ ఫౌండేషన్ విద్యార్థులకు ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. పాఠశాలల్లో సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. పేద విద్యార్థుల కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. అనంతరం ఆయనను గ్రామస్తులు శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ లక్ష్మి, ఉపసర్పంచ్ అంజమ్మ, ప్రధానోపాధ్యాయుడు దుబ్బన్న, ఉపాధ్యాయులు లక్ష్మి, రాజేశ్వరి, ఝాన్సీరాణి, గ్రామయువకులు ఆశోక్, వెంకటేష్, అంజప్ప తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలంటే భయం వీడాలి



మాట్లాడుతున్న మధుసూదన్‌రెడ్డి

నారాయణపేట రూరల్: విద్యార్థులు భయాన్ని విడిచిపెట్టి పరీక్షలు రాయాలని ఎస్ఆర్‌జీ రాష్ట్ర ఈడీ మధుసూదన్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని జాజాపూర్ జెడ్పీ స్కూల్‌లో టెన్త్ విద్యార్థులతో సమావేశమై పరీక్షలపై సలహాలు, సూచనలు చేశారు. అభ్యాసన దీపికలను ప్రతి ఒక్కరూ చదవాలని, ఇంటింటా చదువుల పంట కార్యక్రమంలో పాల్పంచుకోవాలన్నారు. విద్యార్థులను ఒక్కొక్కరిగా టీచర్లు దత్తత తీసుకోవాలన్నారు. ప్రతి 15రోజులకు ఒకసారి పిల్లల తల్లిదండ్రులను సంప్రదించి వారి ప్రోగ్రేస్‌ను అందించాలన్నారు. ఏబీసీ గ్రూపులుగా విభజించి వారికి అవసరమైన నాలేడ్జ్‌ను అందించాలన్నారు. ఒత్తిడి నుంచి దూరం కావాలని, మాడల్ పేపర్లపై అవగాహన కల్పించాలన్నారు.

నట్టల నివారణ మందులు పంపిణీ

మాగనూర్: మండల పరిధిలోని వడ్వాట్, అమ్మపల్లి గ్రామాలలో గురువారం మండల పశువైద్య సిబ్బంది నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెటర్నరీ జూనియర్ అసిస్టెంట్ వినయ్‌కుమార్ మాట్లాడుతూ.. గొర్రెలు, మేకల పెంపకం దారులు ముందు జాగ్రత్త చర్య కోసం మందులు వేయించాలని అన్నారు. కార్యక్రమంలో వడ్వాట్ సర్పంచ్ నర్సింములు, అమ్మపల్లి సర్పంచ్ పద్మమ్మ, పశువైద్య సిబ్బంది యశోద, వినయ్, గోపాల మిత్ర నాగప్ప పాల్గొన్నారు.



అమ్మపల్లిలో మందులు వేస్తున్న సిబ్బంది

రాజీనామాల ఉపసంహారణ



మాట్లాడుతున్న ఉపసర్పంచ్

మరికల్: గ్రామభివృద్ధి విషయంలో సర్పంచ్ పనితీరు నచ్చక చేసిన రాజీనామాలను ఉపసర్పంచ్, వార్డు సభ్యులు ఉపసంహరించుకొన్నారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉపసర్పంచ్ శివకుమార్, వార్డు సభ్యులు రామకృష్ణారెడ్డి, రాము, విజయ్, నాగరాజులు మాట్లాడుతూ నాలుగేళ్లుగా సర్పంచ్ వార్డు సభ్యులను పట్టించుకోకుండా ఒంటెద్దు పోకడలతో నిర్ణయాలు తీసుకోవడంతో గ్రామంలో అనేక సమస్యలు వెంటాడాయన్నారు. వార్డు సభ్యులు చేసిన పనులకు బిల్లుల విషయంలో సర్పంచ్ సహకరించకపోవడంతో ఆయనపై పలుమార్లు తిరుగుబాటు చేసిన మాట వాస్తమేన్నారు. గ్రామ సర్పంచ్ అభివృద్ధి పనుల విషయంలో వార్డు సభ్యులను కలుపుకొని పోవాలని సీనియర్ నాయకులు చెప్పిన మాటతో, పార్టీకి నష్టం కలిగించవద్దని వెనక్కి తీసుకున్నట్లు వివరించారు. మరికల్ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి చేస్తున్న పనులకు సర్పంచ్‌తో పాటు సహకరిస్తామన్నారు. ఈ సమావేశంలో కమల్, మల్లేష్, మొగులప్ప పాల్గొన్నారు.

చెక్‌పోస్టు వరకు వాహనాలు అనుమతించాలి

మాగనూర్(కృష్ణ): పురాతన వంతెన మరమ్మతుల నేపథ్యంలో వాహనాలను చెక్‌పోస్టు వరకు అనుమతించాలని ప్రయాణికులు కోరుతున్నారు. నేషనల్ హైవే -167పై తెలంగాణ సరిహద్దులో కృష్ణానదిపై ఉన్న పురాతన వంతెన మరమ్మతుల కారణంగా వాహనాలను దారి మళ్లించి రాయచూర్‌కు పంపుతున్న విషయం తెలిసిందే. అయితే ఇంత వరకు బాగానే ఉన్నా చుట్టు పక్కల గ్రామాల నుంచి వస్తున్న ప్రజలను వాహనాలలో టైరోడ్డు దగ్గరకు మాత్రమే అనుమతి ఇస్తుండటంతో దాదాపుగా మూడు కిలోమీటర్ల మేర కాలినడకన వెళ్లి వంతెన దగ్గరకు చేరుకుంటున్నారు. దీంతో చాలా ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అంటున్నారు. కనీసం చెక్‌పోస్టు దగ్గరకు అనుమతి ఇస్తే నడుచుకుంటూ అవతలివైపు వెళ్లి, అక్కడి నుంచి కర్ణాటక వాహనాలలో ముందుకు ప్రయాణం కొనసాగించేందుకు వీలుగా ఉంటుందని అంటున్నారు.



వంతెనపై నడుచుకుంటూ వెళ్తున్న ప్రజలు

పెండింగ్ చలాన్లు క్లియర్ చేసుకోవాలి



వాహనదారులతో మాట్లాడుతున్న పోలీసులు

నారాయణపేట రూరల్ : స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో పోలీసులు వాహనాల చలాన్లను వసూలు చేసే కార్యక్రమం చేపట్టారు. ఎస్ఐ సురేష్‌గౌడ్ ఆధ్వర్యంలో ద్విచక్రవాహనాల నుంచి భారీ వాహనాల వరకు అన్నింటిని పరిశీలించి పెండింగ్ చలాన్లను కట్టించే ప్రయత్నం చేశారు. ఒకటి, రెండు రోజుల్లో మీసేవాలలో చెల్లించాలన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడపడంతో చలాన్లు కట్టాల్సి వస్తుందని, ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, హెల్మెట్, సీటుబెల్టు తప్పనిసరిగా ధరించాలన్నారు. ఆటోలో పరిమితికి మించి ప్రయాణం చేయరాదని, మైనర్లకు వాహనాలు ఇవ్వరాదన్నారు.

కొనసాగుతున్న సుందరకాండ పారాయణం



పారాయణానికి హాజరైన భక్తులు

నారాయణపేట రూరల్ : పట్టణంలోని జీపీ శెట్టి ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్న సుందరకాండ పారాయణం నాల్గవరోజు కొనసాగింది. గురువారం సాయంత్రం ఆధ్యాత్మిక వేత్త, హనుమత్ ఉపాసకులు డాక్టర్ వీ.శ్రీనివాస్‌రావు రామాయణ విశిష్టత, సుందరకాండలోని వివిద ఘట్టాలను వివరించారు. ప్రతి ఒక్కరూ రామాయణ పారాయణం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ఎస్.రాజేందర్‌రెడ్డి , చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, ఎస్పీ ఎన్.వెంకటేశ్వర్లు, వార్డు కౌన్సిలర్లు, వివిద గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.